క్లుప్తంగా

యువత క్రీడల్లో రాణించాలి



నర్మెట: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. శనివారం మండలంలోని ఆగాపేటలో క్రీడాకారులకు బేజాడి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలతోనూ జీవనోపాధి పొందవచ్చునని అన్నారు. క్రీడలు శరీరదారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. జిల్లా కార్యదర్శి సాక్కం అనిల్‌కుమార్, మండల స్పోర్ట్స్ కన్వీనర్ నక్క సంపత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు బైరగోని శ్రీనివాస్, నాయకులు మధు, రాజబోయిన జహంగీర్, కృష్ణ, రవి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు 'నాగపురి' శుభాకాంక్షలు



జనగామ: వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జన్మదినం పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్‌ఎస్ నుంచి బీఆర్‌ఎస్‌గా వ్యాప్తి చెందిన పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని సూచించినట్టు ఆయన పేర్కొన్నారు.

గోపాల్‌నగర్‌లో..




బచ్చన్నపేట: మంత్రి తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజు వేడుకలను శనివారం మండలంలోని గోపాల్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. బేడ బుడిగ జంగాల రాష్ట్ర వైస్ చైర్మన్ చింతల గిరి ఆదేశాల మేరకు ఆ సంఘం మండల అధ్యక్షుడు సిరిపాటి రాందాస్ కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి చింతల వెంకటయ్య, చింతల లక్ష్మి, పర్వతం ఎల్లమ్మ, గంగరబోయిన రాజవ్వ, సాయిలు, బాలసిద్దులు, కరుణాకర్ పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: బేడ బుడిగ జంగాలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని ఆల్ ఇండియా బేడ బుడిగ జంగాల సంఘం మహిళా ప్రతినిధి, సంఘం మండల అధ్యక్షురాలు పాసర్లపూడి లక్ష్మి కోరారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జన్మదిన వేడుకలను సంఘం రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ చింతల యాదగిరి ఆదేశాల మేరకు శనివారం బేడ బుడిగ జంగాల కాలనీలో సంఘం యూత్ జిల్లా నాయకుడు మోటం బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మోటం బాలకృష్ణ, మోటం నాగార్జున, కడమంచి సుధాకర్, మోటం చిన్న మల్లు, సామల పాపయ్య, శెరిపాటి శేఖర్, పాసర్లపూడి నాగరాజు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కవి జంగ వీరయ్య మృతి



తరిగొప్పుల: జనగామ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి మండలకేంద్రానికి చెందిన కవి జంగ వీరయ్య(38) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌గా కొనసాగుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషిచేశాడు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి జంగ వీరయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. కాగా, ఫొటోగ్రాఫర్ల జిల్లా, మండల సంఘం ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. జిల్లా బాధ్యులు గోలి చంద్రప్రకాశ్, వలబోజు శ్రీనివాస్, సుంకరి యాదగిరి, కొంపెల్లి భాస్కర్, తిరుమలేష్, సుధాకర్, చింతకింది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రంగరాయగూడెం గ్రామానికి చెందిన షేక్ కరీమ్ అనే రైతుకు చెందిన పాడిగేదె ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజూ మాదిరిగానే తన వ్యవసాయ భూమి సమీపాన గేదెలను మేపుతున్నాడు. ఈక్రమంలో గేదె ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లింది. ట్రాన్స్‌ఫార్మర్ జంపర్లు కిందికి ఉండగా వాటికి గేదె తగిలి విద్యుత్‌షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.60వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు. కాగా, ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తును పెంచాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

చిల్పూరు: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి



జనగామ రూరల్ : దుస్తులు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీపీ



లింగాలఘణపురం: మాట్లాడుతున్న డీసీపీ సీతారాం



ఘనంగా రైతు దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా రైతువేదిక భవనాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు డప్పుచప్పుళ్లతో వాహనాల్లో రైతు వేదికల వద్దకు చేరుకొని సమావేశాలు నిర్వహించి ఉత్తమ రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. గత పాలకులు వ్యవసాయం దండుగ అనగా ప్రస్తుతం పండుగ అయిందన్నారు. అనంతరం రైతులకు భోజన వసతి కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, ఉద్యానవన శాఖ కమిషనర్ హన్మంతరావు, కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం, అధికారులు ప్రజాప్రతినిధులు, సిబ్బంది, నాయకులు రైతులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



బచ్చన్నపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



జనగామ రూరల్ : పెంబర్తిలో ..



దేవరుప్పుల: కడవెండి రైతు వేదికలో మాట్లాడుతున్న ఎంపీపీ బస్వ సావిత్రి



నర్మెట: రైతును సన్మానిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాస్



పాలకుర్తి: మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



రఘునాథపల్లి: ర్యాలీని ప్రారంభిస్తున్న డీఈ చంద్రశేఖర్



జనగామ రూరల్: చీటకోడూరు ర్యాలీలో సర్పంచ్ దీపక్‌రెడ్డి



తరిగొప్పుల: ఆదర్శ రైతును సన్మానిస్తున్న ఎంపీపీ, సర్పంచ్



రఘునాథపల్లి: ఆదర్శ రైతులను సన్మానిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

వేలం పాట రద్దు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రంలోని శ్రీతిరుమలనాథ స్వామి దేవస్థాన స్థలంలో కూరగాయల సంత నిర్వహించుకునేందుకు గాను 2023-24 సంవత్సరానికి శనివారం ఏర్పాటు చేసిన వేలం పాట రద్దయినట్లు ఈఓ వంశీ, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుమతి తెలిపారు. వివరాలు .. దేవస్థానం ఆవరణలో వేలం పాటను నిర్వహించేందుకు అధికారులు, ధరావత్ దారులు సిద్ధం కాగా దేవస్థాన పరిధిలోని 641 సర్వే నంబర్‌లో ఎకరం 29 గుంటల భూమి ఉండాలని, ఇప్పటికే చాలా భూమి అన్యాక్రాంతమైందని, గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు ఇనుగాల గణేష్‌రెడ్డి, సదానందచారి తదితరులు అధికారులతో మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకు, వారికి మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. దాంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు ఈఓ తెలిపారు.

జయప్రదం చేయండి

పాలకుర్తి టౌన్: వీరశైవ లింగాయత్ రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్(బలిజ)లు విద్య, ఉద్యోగ, ఆర్థిక సామాజికంగా ఎదగాలని ఆదివారం హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించే మహార్యాలీని జయప్రదం చేయాలని ఆ సమితి రాష్ట్ర కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వీర శైవులందరిని కేంద్ర ప్రభుత్వం ఓబీసీలో కలపాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. నూతన పార్లమెంట్ భవనానికి అనుభవ మండపం నామకరణ చేయాలని, రాష్ట్రంలో వీరశైవుల కోసం జిల్లా మండల గ్రామస్థాయిలో రుద్రభూమి కేటాయించాలని డిమాండ్ చేశారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

చిల్పూరు: మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పెద్దమ్మతల్లి విగ్రహాన్ని శనివారం ఉదయం అర్చకులు శిల్పి ప్రభాకర్, భద్రకాళి శేషు, గణేష్, బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ వేదమంత్రాల నడుమ ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు కల్నల్ భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, ఆలయ చైర్మన్ జంగిటి లింగయ్య, దారం వెంకటయ్య, దారం రాజన్‌బాబు, కొంరయ్య, వెంకన్న, రాజేష్ పాల్గొన్నారు.

పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని రామన్నగూడెంలో కంచెలో ఎండిపోయిన కంపచెట్లు, పిచ్చి మొక్కలు కాల్చి వేస్తుండగా మంటలు చుట్టుముట్టి మామిడి యాదగిరి (70) అనే రైతు శుక్రవారం సజీవ దహనం అయిన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రాపోలు రామ్మూర్తి, బుచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కర్ణాకర్ ఉన్నారు.

కబ్జాయత్నం ఆపకపోతే ఉద్యమం

● అఖిలపక్ష నాయకుల హెచ్చరిక



కబ్జాకు యత్నించిన స్థలంలో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

రఘునాథపల్లి: స్థానిక బస్టాండ్ సమీపంలోని ఆలయ స్థలం తమదంటూ కొందరు తప్పుడు డాక్యుమెంట్లతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.. ఈ చర్యను ఆపకపోతే ఉద్యమిస్తామని అఖిల పక్ష నాయకులు హెచ్చరించారు. శనివారం వారు స్థలాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. భూస్వామి లింగాల వెంకటరంగారెడ్డి దశాబ్దాల క్రితం బస్టాండ్ సమీప 316 సర్వే నంబర్‌లోని 16 గుంటల భూమిని ప్రజా అవసరాల నిమిత్తం గ్రామానికి విరాళంగా ఇచ్చారని చెప్పారు. ఆ స్థలంలో శ్రీ రేణుకఎల్లమ్మ ఆలయం, బాల వికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయగా.. మిగతా స్థలంలో నిరుపేదలు డబ్బాలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో శ్రీ రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ ఆలయాలను తొలగించగా వచ్చిన రూ.38 లక్షల పరిహారంతో నూతనంగా గుడి నిర్మించగా.. మిగతా విలువైన ఖాళీ స్థలం తమదంటూ అక్రమార్కులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి కబ్జా దారుల కుట్రలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ, సీఐటీయూ, ఎమ్మార్పీఎస్, సీపీఎం, బీజేపీ నాయకులు కావటి యాదగిరి, పొదల నాగరాజు, జేరిపోతుల సుధాకర్, గంగాపురం మహేందర్, కదారి అంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదం దురదృష్టకరం



మాట్లాడుతున్న దశమంతరెడ్డి

జనగామ రూరల్: ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం దురదృష్టకరమని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైలు దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు రమేష్, శివరాజ్, జగదీష్,శ్రీనివాస్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

నర్మెట: యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, మత్తుపదార్థాల క్రయ విక్రయాలు, వాడకం నేరమని ఎస్సై గైకాడి అనిల్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు నిర్వహించే సురక్షాదివస్‌లో శాంతి భద్రతల పరిరక్షణ, పోలీసుల కృషి, స్నేహపూర్వక విధానంలో సమర్థవంతమైన సేవలు, షీటీమ్స్, భరోసా, డయల్ 100, బ్లూకోట్స్‌పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదర్భంగా శనివారం మండల కేంద్రంలో ఫెక్సీలను ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మోసపూరిత వాగ్దానాలతో పరిపాలన

జఫర్‌గఢ్: మోసపూరిత వాగ్దానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన కొనసాగిస్తున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ విమర్శించారు. శనివారం మండలంలోని ఉప్పుగల్లు, కూనూరు గ్రామాల్లో కాంగ్రెస్ జోడో యాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన పేరిట అధికారంలోకి వచ్చిన కేసీఆర్, హిందుత్వం పేరిట అధికారంలోకి వచ్చిన మోదీ సర్కార్‌లు ఇచ్చిన హామీలను విస్మరించాయని ఆరోపించారు. మాజీ జెడ్పీటీసీ సదయ్యగౌడ్, ఎంపీటీసీ సంధ్యశ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు జైపాల్‌రెడ్డి, ఉమాఠాకూర్, తిరుపతిరెడ్డి, కైరిక మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకు ఉత్సవాలు

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం చేసిన పనులను పదేపదే చెప్పుకుంటూ ఇచ్చిన హామీలను విస్మరించిన విషయమైన ప్రశ్నించకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం ప్రదీప్‌రెడ్డి విమర్శించారు. రైతుల పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా రెన్యువల్ పేరిట బ్యాంకర్లు చక్రవడ్డీలు వసూలు చేస్తున్నా పట్టించుకోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన



పాలకుర్తి: ఆలయ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి దయాకర్‌రావు

పాలకుర్తి: మండలంలోని వల్మిడి ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి గుట్టపైన నిర్వహిస్తున్న టూరిజం పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ వీరమల్ల జైహింద్, సర్పంచ్ కత్తి సైదులు, ఎంపీటీసీ సోమనారాయణ, ఉప సర్పంచ్ నీరటి సోమయ్య, ఆలయ ధర్మకర్తల మండలి, గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

సిద్దార్థ వేదపఠనానికి మురిసిన ఎర్రబెల్లి

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం వాసవీమాత ఆలయంలో శ్రీ చండి పరమేశ్వరి పీఠాధిపతి శ్రీ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి కుమారుడు ఆగస్త్య సిద్దార్థ భరద్వాజశాస్త్రి వేదోక్త విధంగా 5రోజుల ఉపనయనం ఉత్సవాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం సాయంత్రం ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ వేద పఠనంలో చూపిన ప్రతిభకు మంత్రి మురిసిపోయారు. సిద్ధాంతి ప్రసాద్ శర్మ వేదపాఠశాలకు స్థలాన్ని కేటాయించడమే కాక లింగాలతోపాటు ఫంక్షన్‌హాల్ అభివృద్ధికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉష, పాలకుర్తి జెడ్పీటీసీ రాంబాబు, మార్కెట్ కమిటీ కోఆప్షన్ సభ్యులు బుక్కా సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



లింగాలఘణపురం: మండలంలోని మాణిక్యాపురానికి చెందిన చింతల సోమలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబానికి బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం అందజేశారు. బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ విజయ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సతీష్, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు సహకారంతో అందించారు. నాయకులు రాజేశ్, ప్రశాంత్, బానుచందర్, కరుణాకర్, సాయి, వినయ్, అనిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

లింగాలఘణపురం: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ అన్నారు. శనివారం మండలంలోని కుందారంలో బడిబాట కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ అంజయ్య, ఎస్సై ప్రవీణ్, సర్పంచ్ సుగుణ, ఎంపీటీసీ రజిత, ఉపసర్పంచ్ ఖలీల్, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిల్పూరు: ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిస్తే నాణ్యమైన విద్యను అందజేస్తామని హెచ్‌ఎం సరోజన అన్నారు. మండలంలోని ఫత్తేపూర్‌లో శనివారం బడిబాట ర్యాలీని సర్పంచ్ రూప్లా నాయక్, వైస్ ఎంపీపీ భూక్య సరితనర్సింహులు ప్రారంభించారు. పల్లగుట్ట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నర్సింహారెడ్డి, కేకే మధు, స్వర్ణలత, నర్సింహారావు, ఫాతిమారాణి పాల్గొన్నారు.

కొడకండ్ల: అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన ఉంటుందని సర్పంచ్ సునీత, ఎస్‌ఎంసీ చైర్మన్ రాజు అన్నారు. శనివారం పెద్దబాయితండాలో బడిబాట ర్యాలీని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామవజ్జుల అనీల్, పాఠశాల, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మీతండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పయ్యావుల లావణ్యకుమార్ శనివారం ప్రారంభించారు. సీడీఎఫ్ నిధులతో మంజూరైన రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామస్తులందరూ కలిసి రావాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఉప సర్పంచ్ రవీందర్, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మహేందర్, వార్డు సభ్యులు సిద్దులు, ఉప్పలమ్మ, నర్సింహులు, మోహన్, సరిత, గంగమ్మ, గమిలీ పాల్గొన్నారు.